Happy Work Anniversary 1st Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 9 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-





# బీజేపీ క్లీన్ స్వీప్

## 48 స్థానాలతో విజయకేతనం

- 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది
- కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది.
- బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు
- టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి

*70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది.*

2



### సీఎం రేసులో పర్వేష్ వర్మ

- గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు
- బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు
- జాట్ ఫేక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు.

2

### ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా

- విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు
- ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా..
- బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా..
- ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్

2



### ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

- ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ
- విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ
- అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు

2



### వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం

- రైలులో మతిపోయే ఫీచర్లు!
- ముంబై-అహ్మదాబాద్ మధ్య ట్రయల్ రన్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు
- ప్రయాణంలో ప్రపంచస్థాయి అనుభూతులు అందించేలా డిజైన్
- భద్రతకు పెద్దపీట.. రైలులో 'కవచ్' వ్యవస్థ ఏర్పాటు
- మొత్తం 1,128 మంది ప్రయాణించే వెసులుబాటు
- ఆటోమెటిక్ డోర్లు, కుషన్డ్ బెర్త్‌లు, ఆన్‌బోర్డ్ వై-ఫై వంటి ఫీచర్లు

# కులగణనకు చట్టబద్ధత

- కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్‌కు ఇప్పుడే తొందరలేదు
- ప్రధాని మోదీ ఓబీసీనే కాదని.... నాడు సీఎం పదవిని అడ్డుపెట్టుకుని ఓబీసీ హోదా సంపాదించారు
- ఏ ఒక్క వర్గం నుంచి వ్యతిరేకత ఎదురవ్వకుండా చరిత్రలో ఇంత శాస్త్రీయంగా కులగణన చేపట్టినవారు ఎవరూ లేరు
- ఓబీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేసే హక్కు,అర్హత రెండూ బీజేపీకి లేదు
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

మంత్రివర్గ విస్తరణ కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతల ఆశలపై అధిష్ఠానం నీళ్లు చల్లింది. మంత్రివర్గ కేటాయింపుపై ఏకాభిప్రాయం కుదరనందున ఇప్పుడప్పుడే కొత్త అమాత్యులకు చోటు లేదని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఎప్పుడనేది కూడా ఇప్పుడే చెప్పలేమన్నా రన్నారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్...పలు అంశాలపై చర్చించారు. కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్‌కు ఇప్పుడే తొందరలేదన్న ఆయన... ప్రధాని మోదీ ఓబీసీనే కాదని....నాడు సీఎం పదవిని అడ్డుపెట్టుకుని ఓబీసీ హోదా సంపాదించారన్నారు. కులగణన పకడ్బందీగా చేపట్టామని... ఏ ఒక్క వర్గం నుంచి వ్యతిరేకత ఎదురవ్వకుండా చరిత్రలో ఇంత శాస్త్రీయంగా కులగణన చేపట్టినవారు ఎవరూ లేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని ఆయన ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలతో కలుపుకుని ఓబీసీలు 51శాతం ఉంటే ఇప్పుడు 56 శాతానికి పైగా పెరిగింది. గతంలో 21శాతం ఉన్న ఓసీ ల సంఖ్య 15శాతానికి పడిపోయింది. ఇంత శాస్త్రీయంగా - మిగతా3లో



# స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు

- స్థానిక ఎన్నికల నగరా.. స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం
- ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వండి
- కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు
- ఇప్పటికే హైదరాబాద్‌లో ఎస్ఈసీ మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ , స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యం లో పోలింగ్ సిబ్బందిని నియమించు కోవాలని ఎన్నికల సంఘం - మిగతా3లో



### మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

- ఉత్తరాదిలో కూటమి నేతల హవా!
- మహారాష్ట్ర ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం
- అక్కడ మహాయుతి కూటమి విజయం
- తాజాగా ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరఫున క్యాంపెయిన్
- ఇప్పుడు దేశ రాజధానిలో ప్రభుత్వ ఏర్పాటు దిశగా దూసుకెళుతున్న బీజేపీ
- దీంతో కూటమి నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందంటున్న రాజకీయ విశ్లేషకులు

# రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

- పెండింగ్ బకాయిల పరిష్కారం చేయాలి
- రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలి
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014పై కేంద్రమంత్రితో చర్చించిన డిప్యూటీ సీఎం
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి
- తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలి



హైదరాబాద్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే - మిగతా3లో

# బీజేపీ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది. 2025లో టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ మోదీ, అమిత్‌షా టీమ్ అనుకున్న లక్ష్యం సాధించింది. ఢిల్లీ ఎన్నికలకు ముందే బడ్జెట్‌ను (ఫిబ్రవరి 1)న బడ్జెట్ ప్రవేశపెట్టడం, మధ్యతరగతి వర్గానికి ఊరట కలిగించడం సహా అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటినీ బీజేపీ ఉపయోగించుకుంది. దేశంలోనే కేజ్రీవాల్ అంత అవినీతిపరుడు, అబద్ధాలకోరును చూడలేదంటూ లిక్కర్ స్కామ్, శీష్ మహల్ వివాదాన్ని సమర్ధవంతంగా ప్రచారం చేసింది. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఢిల్లీలో అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది. యమునా జలాల్లో బీజేపీ విషం కలిగిందంటూ కేజ్రీవాల్ చివరి నిమిషంలో చేసిన ఆరోపణలను సైతం అంతే ధీటుగా తిప్పికొట్టింది. అవినీతికి చరమగీతం పాడతామని, అభివృద్ధికి పట్టం కడతామని ప్రజలను భరోసా ఇవ్వగలిగింది. బీజేపీ 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేయగా, అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ పాలిట శాపంగా మారాయి. ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్టుగానే భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టంకట్టారు.



**టాప్-3 ఔట్**

అసెంబ్లీ ఎన్నికల్లో వెలివడిన ఫలితాలు ఆప్‌ను ఘోరంగా దెబ్బతీశాయి. టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి చవిచూశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోయారు. మనీష్ సిసోడియా జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో 600 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. షాకుర్ బస్తీలో బీజేపీ అభ్యర్థి కర్నాల్ సింగ్ చేతిలో 19,000 కు పైగా ఓట్ల తేడాతో సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ సీఎం అతిషి మాత్రం తన సమీప బీజేపీ అభ్యర్థి రమష్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

**అభివృద్ధి గెలిచింది.. ప్రధాని మోదీ**

బీజేపీ గెలుపుపై ప్రధాన మంత్రి నరేంద్రం మోదీ ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శక్తి అత్యున్నతమని, అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని అభివర్ణించారు. చారిత్రక విజయం అందించిన సోదరసోదరీమణులందరికీ అభినందనలు తెలిపారు. పార్టీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఢిల్లీ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకు కట్టుబడి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. రేయింబవళ్లు గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను చూసి గర్విస్తున్నానని ట్వీట్ చేశారు.

**ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం: కేజ్రీవాల్**

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎన్నికల్లో ఓటమి తర్వాత అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. గెలిచిన బీజేపీకి అభినందనలు తెలిపారు. పదేళ్ల పాటు ఢిల్లీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడ్డామని, ఇక ప్రతిపక్షంగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చెప్పారు. ఎన్నికల్లో పోరాడిన ఆప్ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

గతంలో ఎన్నడూ లేనంతగా హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు.

## ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత హస్తిన పీఠంపై కాషాయ పార్టీ జెండా ఎగురవేసింది.. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లలో ఆధిక్యంతో ఉంది.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఇక కాంగ్రెస్ పార్టీ అసలు ఖాతానే తెరువలేదు.. ఎలాంటి ప్రభావం కూడా కనిపించలేదు.. కేవలం బీజేపీ - ఆప్ పార్టీల మధ్యనే పోటీ కనిపించింది.. దాదాపు 12 ఏళ్ల తర్వాత కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ.. ఢిల్లీలో అధికారం కోల్పోయింది.. అయితే.. ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సైతం న్యూఢిల్లీ స్థానంలో ఓటమి పాలయ్యారు.. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ నేత పర్వేష్ వర్మ విజయం సాధించారు. అయితే.. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నామని ఆప్ అధినేత కేజ్రీవాల్ పేర్కొన్నారు. విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా.. బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా.. అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో నిర్మాణాత్మక ప్రతిపక్ష



పాత్ర పోషిస్తాం.. ప్రజా సమస్యలపై మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తాను అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆప్ పాలనలో10 ఏళ్లలో ఢిల్లీలో చాలా అభివృద్ధి పనులు చేశామని.. విద్య, వైద్యం, తాగునీటి విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషి చేశామని.. ఢిల్లీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామన్నారు. ఆప్ కార్యకర్తలు ఎన్నికల్లో బాగా పనిచేశారు వారికి అభినందనలు అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## సీఎం రేసులో పర్వేష్ వర్మ

**న్యూఢిల్లీ:** ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను నిజం చేస్తూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా లోక్‌సభ మాజీ సభ్యుడు., బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. తద్వారా బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో మొదటి స్థానంలో నిలిచారు. గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్ కేవలం 4,568 ఓట్లకే పరిమితమయ్యారు. కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ సీఎం రేసులో మొదటి స్థానంలో నిలిచారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల వ్యూహంలో భాగంగా ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది బీజేపీ ముందుగా ప్రకటించలేదు. బీజేపీకి సీఎం అభ్యర్థి లేడని, ఓటమిని ముందే అంగీకరించిందని 'ఆప్' విమర్శలు గుప్పించినా బీజేపీ తమ వ్యూహం ప్రకారమే ముందుకు వెళ్లింది. సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా ఎన్నికలకు వెళ్లినప్పటికీ బీజేపీ ఘనవిజయం సాధించడంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వ్యూహం ఫలించిందని స్పష్టమవుతోంది.

**వర్మకు కలిసొచ్చే అంశాలివే...**

బీజేపీ కొత్త సీఎంగా పర్వేష్ వర్మకు బీజేపీ పగ్గాలు అప్పగించే విషయంపై బీజేపీ అధికారికంగా ప్రకటించనప్పటికీ ఆయనకు కలిసొచ్చే అంశాలు చాలానే ఉన్నాయి. బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు. జాట్ ఫేక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు. న్యూఢిల్లీ నియోజవర్గం జాట్ ఆధిపత్యం ఉన్న సీటు కానప్పటికీ జాట్ వర్గాన్ని బీజేపీ నిర్లక్ష్యం చేస్తోందని తరచు ఆప్ విమర్శలు గుప్పిస్తూ వచ్చేది.

## మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

ఉత్తరాదిలో ఏపీ కూటమి నేతల హవా కొనసాగుతోంది. మొన్న మహారాష్ట్రలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయగా, అక్కడ బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. నిన్న ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరపున ప్రచారం చేయగా... ఇప్పుడు బీజేపీ భారీ ఆధిక్యంతో ప్రభుత్వం ఏర్పాటు దిశగా దూసుకెళుతోంది. దీంతో మన నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా గతంలో జనసేనాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా లాతూర్, షోలాపూర్, పుణే, డెగ్లూర్, బల్లార్ పూర్ లలో ప్రచారం చేశారు. ఆయన క్యాంపెయిన్ నిర్వహించిన నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి విజయఢంకా మోగించింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున సీఎం చంద్రబాబు ప్రచారం చేశారు. ప్రధానంగా తెలుగు వాళ్లు ప్రభావితం చేసే నియోజకవర్గాల లో ఆయన పర్యటించారు. చంద్రబాబు క్యాంపెయిన్ చేసిన





సహద్ర, షాదారా, సంగం విహార్, విశ్వాస్ నగర్ వంటి ప్రాంతాల్లో కాషాయ పార్టీ లీడింగ్‌లో కొనసాగుతోంది. కాగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బంపర్ మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## పది, ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలి...

**మోడల్ స్కూల్ అడిషనల్ డెట్కరెక్టర్ శ్రీనివాసాచారి**




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 08 :** పదో తరగతి,ఇంటర్ లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని మోడల్ స్కూల్ అడిషనల్ డెట్కరెక్టర్ శ్రీనివాసాచారి అన్నారు. శనివారం పెబ్బేరు పట్టణం లోని మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను అడిషనల్ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్స్ ను పరిశీలించారు. జాతీయ స్థాయిలో క్రికెట్ లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రతిరోజు వేకువ ఝూమునే లేచి కఠిన మయిన సబెక్టులను సాధన చేయాలని...ఉపాధ్యాయులు ఇచ్చిన ముఖ్యమైన ప్రశ్నలను సాధన చేయాలని సూచించారు. పదో తరగతి,ఇంటర్ లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.

ప్రిన్సిపాల్ స్టాఫ్ పిల్లల అబివృద్దికి బాటలు వేయాలని..మోడల్ స్కూల్ ఎన్ రోల్ మెంట్ ను పెంచడానికి కృషి చేయాలని సూచించారు..ఇంగ్లీష్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ దుర్గాప్రసాద్, ఎ.ఎ.ఎమ్ ఓ రవికుమార్,మండల విద్యాధికారి జయరాములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.తూర్పింటి నరేశ్ కుమార్ మరియు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బాద్ షా గా బిజెపి

**27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం**

**ఇది కేజ్రీవాల్ అవినీతి ప్రభుత్వం పై విజయం**

**ఈ విజయం మోడీకి అంకితం**

**పడాల గణేష్ బిజెపి జిల్లా నాయకులు రాజన్న సిరిసిల్ల**





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 08:** ఈనెల 5వ తేదీన జరిగిన ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో ఢిల్లీ అసెంబ్లీలో 48 సీట్లు గెలవడం జరిగింది ఎన్నికల్లో అవినీతి అక్రమాల్లో కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి లిక్కర్ వ్యాపారం చేసి ప్రజలను పట్టించుకోక పోవడం వల్ల ఈ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వం ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ విజయం పట్ల పడాల గణేష్ హర్షం వెలిబుచ్చారు రాబోయే కాలంలో తెలంగాణ లో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## అవినీతిపై సిట్...
## పర్వేష్ వర్మ సంచలన ప్రకటన

న్యూఢిల్లీ: ఆప్ అద్మీ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై దర్యాప్తునకు 'సిట్' ఏర్పాటు చేస్తామని బీజేపీ సీనియర్ నేత పర్వేష్ వర్మ తెలిపారు. న్యూఢిల్లీ ఈస్ట్ నియోజకవర్గం నుంచి అరవింద్ కేజ్రీవాల్‌పై 4,000 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సాధించడంతో పాటు పార్టీ 48 సీట్లు కైవసం చేసుకోవడంపై మీడియాతో మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో 'సిట్' ఏర్పాటు ఒకటని చెప్పారు.

**సీఎం ఎవరంటే..**

పార్టీ ఎమ్మెల్యలతో సంప్రదించి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా పర్వేష్ వర్మ తెలిపారు. పార్టీ నిర్ణయం అందరికీ శిరోధార్యమని చెప్పారు. పార్టీ నాయకత్వం, ప్రధాని మోదీపై ప్రజలకు ఉన్న నమ్మకం వల్లే ఢిల్లీలో బీజేపీ ఘనవిజయం సాధించిందని అన్నారు. ఢిల్లీ ఓటర్లు, లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు, మోదీ కృషి వల్లే గెలుపు సాకారమైందని తెలిపారు. పార్టీ చీఫ్ జేపీ నడ్డా, హెూం మంత్రి అమిత్‌షా విస్తృత ప్రచారం సాగించి కార్యకర్తల్లో నైతిక స్థైర్యాన్ని నింపారని ప్రశంసించారు. ఈ విజయం ప్రతి ఒక్కరి విజయమని అబివర్ణించారు.

**ప్రాధాన్యతా క్రమాలు..**

మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, ప్రభుత్వ అవినీతిపై సిట్ ఏర్పాటు, యువనా రివర్ ఫ్రెంట్, కాలుష్యం తగ్గించడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటివి ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలుగా ఉంటాయని, అందరూ గర్వించదగిన రాజధానిగా ఢిల్లీని తీర్చిదిద్దుతామని చెప్పారు. 70 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, ఆప్ 22 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.

## ఫిరాయించి పగ తీర్చుకున్నారు..

**ఆ 8 నియోజక వర్గాలు బీజేపీకి ఎలా దక్కాయంటే..**

దేశ రాజధాని ఢిల్లీలో దాదాపు 26 ఏళ్ల తర్వాత బీజేపీ అధికార పీఠం దక్కించుకుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంతో పాటు కార్యకర్తలు కూడా చెమటోడ్చి పని చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని విభేదాలు కూడా రచ్చ కెక్కి ఓటమికి కారణమయ్యాయి. గతేడాది ఆప్ ఎంపీ స్వాతి మలివాల్ చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం రేకెత్తించాయి. అలాగే ఆప్ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన 8 మంది ఎమ్మెల్యేలు కూడా బీజేపీ విజయం కూడా పని చేశారు. దీంతో ఆ మొత్తం 8 నియోజక వర్గాల్లోనూ బీజేపీ అభ్యర్థులే గెలుపొందారు. ఢిల్లీలో పాలం, త్రిలోక్‌పురి, మదిపుర్, కస్తూర్బా నగర్, ఉత్తమ్ నగర్, బిజ్వాసన్, మెహ్రౌలీ, ఆదర్శ్ నగర్ అసెంబ్లీ స్థానాలను 2020 ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుచుకుంది. అయితే తాజా ఎన్నికల్లో ఆప్ పార్టీ అధినాయకత్వం ఈ 8 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చింది. మొత్తం 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టింది. దీంతో ఆ ఎనిమిది మంది ఆప్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిపోయారు. బీజేపీ వారిలో ఒక్కరికీ సీటు ఇవ్వలేదు. కానీ, వారి సేవలను వినియోగించుకుంది. దీంతో తాజా ఎన్నికల్లో ఆ 8 నియోజకవర్గాల్లోనూ బీజేపీ జయకేతనం ఎగురవేసింది. అలా 2020లో ఆప్ పార్టీకి కంచుకోటగా నిలిచిన ఆ 8 నియోజకవర్గాలు తాజా ఎన్నికల్లో బీజేపీ చెంతకు చేరాయి. తాజా ఎన్నికల్లో న్యూ ఢిల్లీ సీటు నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ కూడా ఓడిపోయారు. అలాగే డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాతో పాటు పలువురు కీలక నేతలు కూడా ఓటమి పాలయ్యారు. పదేళ్లు అధికారంలో కొనసాగిన ఆప్ పార్టీలో అంతర్గత విభేదాలు కూడా బీజేపీ ఘనవిజయానికి తోడ్పాటునందించాయి.

# గోమాత పుస్తకావిష్కరణ

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 08:** కమలా పూర్ మండలం లోని వంగపల్లి గ్రామానికి చెందిన పింగిలి సుదర్శన్ రెడ్డి రచించిన గో మాత పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ డా పింగిళి రమేష్ రెడ్డి అధ్యక్షత న జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయ రామరెడ్డి మాట్లాడుతూ తొంబై సంవత్సరాల వయస్సులో కూడా తన మేదా సంపత్తిని ఉపయోగించి ఈ గోమాత పద కావ్యాన్ని రచించిన సుదర్శన్ రెడ్డి గొప్ప కార్యా దక్షుడన్నారు. తన ఉద్యోగ జీవితంలో ఎందరో విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దిన గొప్ప ఘనత సుదర్శన్ రెడ్డికి దక్కుతుందన్నారు.తనకు తెలుగు భాష పై ఉన్న మమకారంతో పలు కావ్యాలు రచించి పలువురు ప్రముఖుల మన్ననలు పొందారని అన్నారు. పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ టి కిషన్ రావు మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి రచించిన కావ్యాలు తెలుగు భాష ఔన్నత్యాన్ని పెంఛాయన్నారు. గోమాత పద కావ్యం మానవుల జీవితానికి దగ్గరి అనుబంధంగా ఉన్నదన్నారు.ఇలాంటి కావ్యాలు మరిన్ని రచించాలని ఆకాక్షించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన



కుటుంబంలో ఉన్నా ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవడం గొప్ప విషయమన్నారు. ఏసీపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచి వ్యక్తి త్వం క్రమశిక్షణ నడవడికతో ఉపాధ్యాయ వృత్తి నిర్వహించి తన వృద్ధాప్య వయసులో గోమాత పదకావ్యం రచించడం మంచి పరిణామం అని అన్నారు. ఆయురారోగ్యాలతో ఉండి రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పద కావ్యాలు రచించాలని కోరారు. అనంతరం సుదర్శన్ రెడ్డిని ముఖ్య అతిథులు, కుటుంబ సభ్యులు, గ్రామ మాజి ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు ప్రశంసా పత్రం శాలువాలతో ఘన సన్మానించారు

# ఢిల్లీ గెలుపుతో
# కోరుట్ల బిజెపి పట్టణ శాఖ సంబరాలు





**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 08**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక కార్గిల్ చౌక్ చౌరస్తాలో సాయంత్రం ఢిల్లీ శాసనసభా ఫలితాల్లో బీజేపీ విజయఢంకా మోగించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు, బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు, అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు చేస్తున్న అభివృద్ధి పనులకు గాను ఢిల్లీ ప్రజలు బిజెపి పార్టీకి పట్టం కట్టారని దేశం మొత్తం బిజెపికి బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు, ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా నాయకులు, సుదవేణి మహేష్, కస్తూరి లక్ష్మీ నారాయణ,మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనంజయ్, మాజీ కౌన్సిలర్ లు, పెండెం గణేష్,నరేష్, ఎర్ర రాజేందర్, రాచమడుగు శ్రీనివాస్ రావు మాసం ప్రసాద్ గుద్దేటి రాజేందర్ కులాల సాయి చంద్, బెక్కం అశోక్, ఉరుమల్ల చరణ్, ఉరుమల నరేష్, తోట రాజేష్, తోట దుర్గా ప్రసాద్, సాడిగా మహేష్, తైదల ప్రశాంత్, జక్కుల ప్రవీణ్, చింతకింది గోపాల్, ముల్క ముని రాజ్, వాసాల నవీన్, గిన్నెల శ్రీకాంత్, గిన్నెల అశోక్ సంకు రమేష్, గోనె వినయ్ తదితర బిజెపి నాయకులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 08:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంఘం సభ్యులు, మహిళలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## విద్యుత్ షాక్ తో మౌనిక అనే యువతి మృతి



**షణ్ముఖ వెలుగు శ్రీ రంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 07:** శ్రీ రంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గోవిందమ్మ, ఎల్ల స్వామి ల కూతురు మౌనిక (20) శుక్రవారం ఉదయం ఇంటి వద్ద బట్టలు ఉతుకుతూ మోటార్ ప్లగ్ ను తీసేందుకు ప్రయత్నించే క్రమంలో విద్యుత్తు షాక్ తగిలి అక్కడికక్కడే మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవలే యువతికి ఉద్యోగం వచ్చిందని విధుల్లో చేరవలసి ఉందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.యువతి మృతి తో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## శివ శివ అనగానే శాంతి
# శంభో స్మరణతో బాధలు తొలగుతాయి

– ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 08**
రాజీవ్ గాంధీ నగర్ నల్లగుట్ట పైన వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవం పోస్టర్ ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ ఏడు లాగానే ఈ ఏడాది కూడా శివ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఈ మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించు కుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దుదిమెట్ల సోమేష్ యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ రామరెడ్డి, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్,నాయకులు ముకుందం, పిట్ల మల్లేష్, ఇమ్రాన్ బేగ్, నారాయణ, బద్రి ,నాగభూషణం, అసిఫ్, జునైద్ మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**షణ్ముఖ వెలుగు, శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 8:** డా. శోభా రాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరుగుతున్న అన్నమ నృత్యార్చనలో లహరి డాన్స్ అకాడమీ గురువు డా. ఝాన్సీ రామ్ మరియు వారి శిష్యులు "శాన్వి, దీక్షిత, సాహితి, హర్షిత, లక్షిత, తనుశ్రీ, నవ్య, నందిని, ఆద్విక, లక్ష్మి, లాస్య రెడ్డి, నంద గోపాల్, నిత్య నందిని, వేద్యశ్రీ, మోక్షదృతి, అన్షు" సంయుక్తంగా "వినాయక కౌత్వం, అలరులు కురియగ, ముద్దు గారే, దశావతారం, శివ కౌత్వం, జతిస్వరం, పలుకే బంగారమాయెనా, విన్నపాలు వినవలె, అష్టలక్ష్మి" అనే ప్రసిద్ధ సంకీర్తనలకు తమ కూచిపూడి నృత్య ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ జ్ఞాపికలు తో సత్కరించారు. చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.

## సందడి గా సాగుతున్న ఒడియా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేలా





**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 08:** మాదాపూర్ లోని శిల్పారామం లో రెండవ రోజు స్వాభిమాన్ ఒడియా ఉమెన్స్ వరల్డ్ వారి ఒడియా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ ఫెస్టివల్ సందడిగా సాగుతుంది. శనివారం సూర్యనారాయణ పాణిగ్రాహి జనరల్ మేనేజర్ , ఎన్టీపీసీ సత్యజిత్ త్రిపాఠి , మేనేజర్ ఐ ఆర్ డి ఏ, సునీత జైన్ సైంటిస్ట్ , డిఆర్డిఓ , గణేష్ సుభుడి, వైస్ ప్రెసిడెంట్ మైండ్ స్పేస్ వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు .సింబల్ పూరి ఫోక్ డాన్స్, పైకా డాన్స్, మయూర భంజ్ ట్రైబల్ మార్షల్ ఆర్ట్ , సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఒడియా ఫుడ్ మరియు చేనేత హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష

పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలయ్య






**షణ్ముఖ వెలుగు మల్కాజిగిరి సర్కిల్ ప్రతినిధి 08:** తప్పుడు కుల గణన రిపోర్ట్ నిరసిస్తూ బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి నియోజకవర్గం పరిధిలోని ఆనంద్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తాలో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో ఈ నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, కామల్ల ఐలన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న అగ్రకుల నాయకులు వాస్తవ నివేదికను తారుమారు చేస్తూ తప్పుడు రికార్డ్ తప్పుడు రిపోర్టు సృష్టిస్తూ బీసీ కులాలకు మరియు ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలకు తీరని అన్యాయం ఈ ప్రభుత్వం చేస్తుందని వారు వాపోయారు ఇప్పటికైనా చేసిన తప్పులు సరిదిద్దుకోకపోతే బీసి సంఘాలన్నిటిని ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ అభివృద్ధి ముందు ఆప్ ధమాల్

... బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 08:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధికి ఢిల్లీ రాష్ట్ర ప్రజలు బిజెపికి పట్టం కట్టారని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్ అన్నారు. ఢిల్లీ ప్రజలు శాసనసభ ఎన్నికల ద్వారా బిజెపి పార్టీకి అఖండ విజయాన్ని అందించిన సందర్భంగా ఆలేరు బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రధాని మోడీ చరిష్మా తో పాటు దేశ అభివృద్ధి ముందు ఆమ్ ఆద్మీ పార్టీ ధమాల్ అయిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## రెండవసారి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గా పూదరి రేణుక



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 08:** రెండో సారి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గా నియమితులైన పూదరి రేణుక హైదరాబాద్ గాంధీ భవన్ మహిళా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న .. చేతుల మీదుగా హుజురాబాద్ నియోజకవర్గ జమ్మికుంట పట్టణానికి ఎనలేని సేవలు చేస్తూ పార్టీ బలోపేతానికి కష్టపడ్డారని గుర్తించి జమ్మికుంట పట్టణ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షత పదవి పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ను నియమించారు .ఇట్టి మా నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు

## గుమ్లాపూర్ లో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 08:** కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త యాదగిరి నవీన్ రావు, సవిత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త యాదగిరి నవీన్ రావు, సవిత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సంఘం సభ్యులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు . విద్యార్థుల భక్తి పాటల నృత్యాలు అలరించాయి. మరిగంటి శ్రీ వాత్సవ్ అర్చక బృందం పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినిపల్లి సత్యనారాయణ,బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల కేశవ్ హాస్పిటల్ డాక్టర్ దిలీప్ రావు, డాక్టర్ కేశవ్ రావు, నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం మెట్ పల్లి పట్టణంలో బిజెపి సంబరాలు





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 08:** ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో టాపసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఢిల్లీలో ఘనవిజయం సాధించిందని అత్యధిక మెజార్టీ తో బిజెపి అభ్యర్థులను గెలిపించి నందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ఢిల్లీ ప్రజలు ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను కోరుకున్నారు అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు వద్దని నిశ్చయించుకున్నారని అన్నారు ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రాతినిథ్యం వహించిన నియోజకవర్గంలో 14 వేల పై చిలుకు ఓట్లు సాధించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరుగుతుంది ఢిల్లీ అభివృద్ధి బీజేపీతో నే సాధ్యమని అని అన్నారు ..ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చట్లపల్లి సుఖేందర్ గౌడ్ గుంటుక సదాశివ్ వడ్డేపల్లి శ్రీనివాస్ దొనికెళ్ళ నవీన్ బాయ్ లింగారెడ్డి సుంకేటి విజయ్ తోకల సత్యనారాయణ మధ్యల లావణ్య సునీత కోయల్కా లింగేశ్వర్ కొల్లేపు శ్రీనివాస్ బోడ్ల నరేష్ కుడుకల రఘు లోలపు అనిల్ శ్రీరామ్ శివ కలిగుట శ్రీకాంత్ నరసింహారెడ్డి బీమనాతి విజయ్ జెట్టి రూపేష్ జలంధర్ భోగ దత్తు హనుమాన్ లు అంబాల జగన్ నరేష్ రణధీర్ నర్సయ్య నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పై వెళ్ళి సదరమట్ భూములను పరిశీలించిన ఆర్డీఓ శ్రీనివాస్ బృందం



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండలం ప్రతినిధి ఫిబ్రవరి 08:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని మూల రాంపూర్ - నిర్మల్ జిల్లా మామడ మండలం పొనకల్ గ్రామాల శివారులో గోదావరి నది తీరం పైన నిర్మించిన సదర్ మట్ బ్యారేజ్ భూములను జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ ఆర్డిఓ శ్రీనివాస్ ఇరిగేషన్, అటవీ శాఖ, రెవెన్యూ శాఖ ల అధికారులతో కలిసి కోమటి కొండాపూర్ గ్రామంలో కుర్రు 339 సర్వే నెంబర్ లోని 36.39 ఎకరాల భూమిని జాయింట్ సర్వే ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు అఖిల్, సదర్ మాట్ బ్యారేజ్ డిఈ, ఎఇ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలి

**– మాస్టిన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుద్ధుల గంగ నర్సయ్య డిమాండ్**



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 08:** ఎస్సీ లను మూడు ముక్కలుగా చేసి ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని మాష్టిన్ రాష్ట్ర అధ్యక్షులు బుద్దుల గంగ నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఎస్సీల ను ఏబిసిడిలు గా విభజించి మమ్ములను మాదిగ బి గ్రూప్ లో చేర్చడం జరిగిందని దీని వల్ల మాకు తీవ్ర అన్యాయం జరిగింది. కాబట్టి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా మమ్ములను గుర్తించి ఎ గ్రూపులో చేర్చి మాకు న్యాయం చేయాలని అన్నారు. అలాగే కుల ధ్రువీకరణ పత్రాలను ఆర్డిఓ ఆఫీస్ లో కాకుండా ఎమ్మార్వో ఆఫీస్ లోనే తీసుకునేలా ఏర్పాటు చేయాలని కమిషన్ కు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రిజర్వేషన్ ద్వారా గెలుపొందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మాదిగ ఉప కులాల పట్ల దయ తలచి రెండు శాతం రిజర్వేషన్ కేటాయించేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బేడ బుడగ జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ను నియమించాలి





**– హైదరాబాదులో 1000 గజాల స్థలం మంజూరు చేసి భవన నిర్మించాలి**

**– దాసరి హెూలియో దాసరి కులాలను ఎస్సీ ఉప కులాలను చేర్చాలి**

**– బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 08:** గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ విషయంలో అలుపెరుగని పోరాటం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. శనివారం అయిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్లకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరియు ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ లకు వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. గత నాలుగో తారీఖు అసెంబ్లీ సమావేశం నిర్వహించి ఎస్సీ వర్గీకరణ మూడు విడతలుగా మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశారన్నారు. మొదటి గ్రూపులో ఎ 15 కులాలను చేర్చి 1 శాతం రిజర్వేషన్ కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా ఈ 15 కులాల్లో ఓ రెండు కులాలు ఆర్థికంగా, విద్య పరంగా, ఉద్యోగ పరంగా ముందు వరుసలో ఉన్నాయని మొదటి గ్రూపులో ఈ రెండు కులాలను తొలగించి అన్ని రంగాలలో వెనుకబడిన కులాలైన దాసరి, హెూలియా దాసరి కులాలను చేర్చి వర్గీకరణ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నానని వేణు పేర్కొన్నారు. అదే విధంగా గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత 37 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి చైర్మన్లు కూడా నియమించారని వెంటనే ఉప కులాల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి ఆర్థికంగా, విద్య పరంగా, ఉద్యోగ పరంగా, ఉపాధి పరంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోయిన ఎ కేటగిరి లో ఉన్న 13 కులాల్లో మేజర్ కుల మైన బేడ బుడగ జంగాలు కు చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర నాలుగు మూలల నుండి వివిధ పనుల విషయంలో హైదరాబాద్ కు వచ్చి రైల్వే స్టేషన్లలో, బస్ స్టేషన్లలో, ప్లాట్ ఫాం పైన ఎన్నో రకాలుగా అవస్థలు పడుతున్న మా బేడ బుడగ జంగాలకు వెంటనే హైదరాబాదులో వెయ్యి గజాల స్థలం ఇచ్చి కమిటీ హాలు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ మా బేడ బుడగ జంగాలు 80% పూరి గుడిసెల్లో నిర్వహిస్తున్నారని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 20 శాతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో బేడ బుడగ జంగాలు కు కేటాయించాలని ప్రభుత్వాన్ని సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. పైన తెలిపిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ, లేనిపక్షంలో తెలంగాణ జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని వేణు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పస్తం అంజనేయులు రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వానరాశి గిరి వెంకటి, రాష్ట్ర నాయకులు చింతల అంజి, కార్యవర్గ సభ్యులు పస్తం రమేష్, పురాణం రమేష్, ఊపిది రమేష్, కళ్లెం చిన్న గంగారం, కళ్లెం రాజారాం, కళ్లెం మహేందర్, మౌటం తిరుపతి, కళ్లెం శ్రీనివాస్, సిరిగిరి రాజయ్య, భూపతి రాజు, నూనె మల్లయ్య, ఉరా కుమార్, ఊర అనిల్ గంధం మధు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న ఇందిరా పార్కు ధర్నాకు తరలి రావాలి

**...తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండ మడుగు నర్సింహ్మా**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 08:** ఈ నెల 12 న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నా కు వ్యవసాయ కూలీలు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండ మడుగు నర్సింహ్మా అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పటేల్ గూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను తెలుసుకుని సంఘం సభ్యత్వ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర ప్రభుత్వం 2.5 లక్షల వేల కోట్లు కేటాయించాలని సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించడంతో పాటు రోజు కూలీ 800 రూపాయలు అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో కొత్త కొత్త జీవోలను తీసుకొచ్చి జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. రోజు రోజుకు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగం దెబ్బతిని వ్యవసాయ కూలీలకు పనులు లేక అనేకమంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించు కుంటున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతూ పని డిమాండ్ పెరుగుతున్న పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించేది పోయి తగ్గిస్తూ వస్తున్నదని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో పనిచేయడానికి దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్ కార్డు ఇవ్వడం జరిగేదని కానీ ఈ నెల రోజుల నుండి మాత్రం దరఖాస్తు చేసుకుంటే కార్డు ఇవ్వడం లేదని చట్టంలో మాత్రం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కార్డు ఇవ్వాలని ఉంటే దాన్ని అమలు చేయకపోవడం చాలా హేయమైన చర్యని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గ్యార అశోక్ పాల్గొని మాట్లాడగా సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ సంఘం నాయకులు గ్యార భాస్కర్ గ్యార ఎల్లయ్య గ్యార బిక్షపతి కార్మికులు గ్యార రజిత ఎమేలియ జయమ్మ కమల లలిత మమత వజ్రమ్మ కోయ జ్యోతి పొన్నపు హేమలత సుంకరి ఎల్లమ్మ పిల్లిట్ల కుమారు మురళి అమరేందర్ సత్తయ్య విష్ణు పరుశురాములు రాజయ్య ముకుందం మమత వసంత ఇందిరా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో మొదలైన స్వదేశీ మేళా పనులు భూమి పూజ చేసిన నిర్వాహకులు







**స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళా నిర్వహణ**

**ఫిబ్రవరి 9న చేపట్టనున్న సైకిల్ ర్యాలీని , 10 న తలపెట్టిన 5 కె రన్ ను 11 నుండి 16 వరకు జరగనున్న స్వదేశీ మేళాను విజయవంతం చేయండి...**

**భారీ ఎత్తున సందర్శించనున్న స్వదేశీ మేళా...5 వేల మందితో భారీ ఎత్తున స్వదేశీ జాగరణ మంచ్ 'జాబ్ మేళా**

**లిస్వదేశీ మేళా కన్వీనర్ చల్మెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సి ఏ ముక్క హరీష్ బాబు**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 08:** స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన 'స్వదేశీ మేళా' ప్రారంభం కోసం శనివారం రోజున భూమి పూజ నిర్వహించారు . ఈ సందర్భంగా స్వదేశీ మేళా బాధ్యులు చల్మెడ రాజేశ్వరరావు , ముక్క హరీష్ బాబు లు మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. 210కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు, ఉద్యోగాల కల్పన కోసం 120 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు.. అలాగే 9వ తేదీన ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని పలు ప్రాంతాల మీదుగా సైకిల్ ర్యాలీ ని,10 తేదీన 5 కె రన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. స్వదేశీ మేళా ను విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, నిరంజనా చారి ఊట్కూరి రాధాకృష్ణా రెడ్డి, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి , గోపి కృష్ణ, పాక సత్యనారాయణ, నాగమల్ల వేణుమాధవ్, పుల్లూరి సంతోష్ అభిలాష్, అభిలాష్, మునీందర్ వేద పండితులు శ్రీ మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.